క్లుప్తంగా

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రాజు



నాంపల్లి : లంబాడీల ఐక్యత వేదిక మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని రాజ్యా నాయక్‌తండాకు చెందిన రాయావత్ రాజునాయక్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ గురువారం రాజునాయక్‌కు నియామక పత్రం అందజేశారు.

మండల ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్ గౌడ్



మునుగోడు : కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన కందుల సూర్యప్రకాష్ గౌడ్ నియమితులయ్యారు. సూర్యప్రకాష్‌గౌడ్‌కు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి నియామక పత్రం అందజేశారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా కోర్టులో ఈ నెల 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి ఎస్ఐ ఎస్.ధర్మా గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాజీ చేసుకునే ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించినట్లయితే కోర్టులో ప్రవేశపెట్టి కేసు పరిష్కరిస్తామని తెలిపారు.

చిట్యాల : ఈ నెల 9వ తేదీ వరకు చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి గురువారం తెలిపారు. చిట్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాహనదారులపై, వ్యక్తులపై ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, నో మాస్క్‌లకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయడంతోపాటు జరిమానాలు విధించి కోర్టు అనుమతితో కేసులు కొట్టి వేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు పోలీస్‌స్టేషన్‌కు చెందిన కోర్టు కానిస్టేబల్ సెల్ నంబర్ 8247731799లో సంప్రదించాలన్నారు.

రావి నారాయణరెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భూస్వామ్య పెత్తందార్లకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు రావి నారాయణరెడ్డి అని కొనియాడారు. దేశంలోనే అత్యధికంగా ఓట్లు సాధించి పార్లమెంట్‌కు ఎన్నికైన గొప్ప నాయకుడన్నారు. పి.దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బి.నర్సింహ, లెనిన్, యూసుఫ్, మదార్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

నకిరేకల్ : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శిరందాస్ రామదాసు, జిల్లా ప్రతినిధులు దామెర శ్రీనివాస్, కొండ శంకరగౌడ్, కర్నాటి శరత్‌బాబు, వస్కుల రవికుమార్, నారబోయిన లింగస్వామి తదితరులు ఉన్నారు.

మునుగోడును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడును మున్సిపాలిటీగా చేసి రూ.200 కోట్లతో అభివృద్ధి చేయాలని, జూనియర్ కళాశాల, 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరారు. ఉప ఎన్నిక సమయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదగోని నరేందర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పందుల సైదులు, బీఎస్పీ నాయకులు పందుల సురేష్‌మాదిగ, నేరటి మల్లేష్, నాగరాజు, సునీల్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బోనాల వేడుకలు



నార్కట్‌పల్లి : ఏపీ లింగోటం గ్రామంలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



కనగల్ : రేగట్టె గ్రామంలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో గురువారం ముత్యాలమ్మ, మారమ్మ తల్లి దేవతల బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనంలో వండిన నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.

కేతేపల్లి: మండలంలోని కొండకిందిగూడెంలో గురువారం ప్రజలు ముత్యాలమ్మ బోనాలు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని ప్రదర్శనగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం కుండలో వండిన నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. వేడుకల్లో స్థానిక సర్పంచ్ గోలి మంజులవేణుమాధవరెడ్డి, ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్ పాల్గొన్నారు.



మునుగోడులో..

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో గురువారం బోనాల పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి కృష్ణయ్య, ఎంపీటీసీ పాలకూరి పుష్పలతవెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : కొండకిందిగూడెంలో..

నాంపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. కోటమైసమ్మ, బొడ్రాయి వద్ద బోనాలను ఉంచిన అనంతరం గ్రామ దేవత ముత్యాలమ్మకు బోనాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వాయు కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు

నల్లగొండ టూటౌన్ : వ్యర్థాలను నియంత్రించకపోతే వాయు, జల కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. గురువారం నీలగిరి మున్సిపాలిటీకి చెందిన శేషమ్మగూడెం సమీపంలోని డంపింగ్ యార్డును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీలగిరి పట్టణంలో ప్రతిరోజు 55 వేల కుటుంబాల నుంచి 96 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. 106 మున్సిపల్ వాహనాల ద్వారా చెత్త, వ్యర్థ పదార్థాలను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని అన్నారు. ఇళ్లలోని చెత్తను రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో పడవేయకుండా మున్సిపల్ వాహనాల సిబ్బందికి అందించాలని కోరారు. అనంతరం విస్తరణలో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్మిస్తున్న కల్వర్టును మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, డీఈ అశోక్, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్ రమణాచారి

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

కనగల్ : రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కృషితో దర్వేశిపురం పుష్కరఘాట్ వద్ద ఉన్న నిజాం కాలం నాటి అయిలేటి వాగుపై వంతెన, సీసీ నిర్మాణానికి ఆర్డీఎఫ్ నిధులు రూ.12.40 కోట్లు మంజూరయ్యాయని జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ తెలిపారు. గురువారం దర్వేశిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా రూ.60లక్షల వ్యయంతో ఆలయానికి ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, అయితగోని స్వామిగౌడ్, శ్రీరామదాస హరికృష్ణ, నాగులవంచ వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ బీసీ బాలుర హాస్టల్‌లో గురువారం విద్యార్థులకు ఎన్జీ కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ యాదగిరిరెడ్డి పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను డాక్టర్ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రామకృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నార్కట్‌పల్లి : గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వస్తే, వారిపై అనుమానం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని నార్కట్‌పల్లి ఎస్ఐ సైదబాబు కోరారు. అనుమానం ఉంటే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని అన్నారు.

బీసీ సింహగర్జనకు తరలిరావాలి



మునుగోడు : పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

చండూరు : ఈ నెల 10న హైదరాబాదులో జరగనున్న బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్‌గౌడ్ పిలుపునిచ్చారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో సింహగర్జన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పెద్దగోని నరేందర్‌గౌడ్, మామిడాల మోజేశ్, బీసీ యువజన సంఘం చండూరు మండల అధ్యక్షుడు మామిడి రాజు, చండూర్ పట్టణ అధ్యక్షుడు మధు, చిలివేరు వేణు, పెద్దగోని రాఘవేంద్ర, కొప్పు రామకష్ణ, బొల్లపల్లి లక్ష్మణ్, వావిల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

మునుగోడు: బీసీ సింహగర్జన సభకు బీసీలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి కోరారు. గురువారం మునుగోడులో బీసీ సింహగర్జన పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈదులకంటి కైలాస్‌గౌడ్, అనగంటి కృష్ణ, పంతంగి మల్లయ్య, సురిగి నర్సింహ, డాక్టర్. నర్సింహాచారి, రమేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చిట్యాల : ఉట్టిని ఎత్తుతున్న పెద్దగొల్ల జడల ఆదిమల్లయ్య



కట్టంగూర్ : ఉట్లు కొడుతున్న యాదవులు



నకిరేకల్ : ఏవీఎం పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



కేతేపల్లి: కొండకిందిగూడెంలో..



నల్లగొండలో..



నార్కట్‌పల్లి : చెర్వుగట్టు వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు



నకిరేకల్ : ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న కైలాస్ నేత

మునుగోడు: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన శ్రీ కంఠ మహేశ్వరస్వామి ఆలయానికి గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ రూ.25వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొడ్డు చంద్రమౌళి, పాలకూరి మారయ్య, అంజయ్య, శ్రీధర్, వెంకన్న, విజయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నాలాల వద్ద బారికేడ్లు ఏర్పాటు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని ప్రధాన నాలాల వద్ద ప్రమాదాలు చోటుచేసుకోకుండా మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. భారీ వర్షాలు కురిసిన సమయంలో పిల్లలు, వృద్ధులు నాలాలో పడిన ఘటనలు పలు పట్టణాల్లో జరుగుతున్నాయి. దీంతో నల్లగొండ పట్టణంలోని వన్‌టౌన్ ప్రాంతంలో పాతబస్తీ, బొట్టుగూడ, ప్రకాశం బజారు, డాక్టర్స్ కాలనీ, గొల్లగూడ మీదుగా వెళ్లే నాలాకు ఇరువైపులా బారికేడ్లను మున్సిపల్ యంత్రాంగం ఏర్పాటు చేస్తోంది.



బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

వాలీబాల్ కిట్ అందజేత

చండూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్లును లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ అందించారు. నెల్లూరు శ్రీనివాస్, జానయ్య, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజిబాబు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మునుగోడు : ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులోని ప్రతి వీధిలో డ్రెయినేజీలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. త్వరలో రూ.30 లక్షల నిధులతో ప్రతి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు చేపడతామన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలిసి విన్నవించాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, యడవల్లి సురేష్, ఈద శరత్‌బాబు, రావిరాల కుమారస్వామి, వాజీద్ తదితరులు ఉన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

ధరల అదుపులో కేంద్ర ప్రభుత్వం విఫలం

కనగల్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని, ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుతు ప్రభావతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు అర్ధాకలితో జీవిస్తున్నారని, మహిళలు రక్తహీనతకు గురవుతున్నారని అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్, గుణాలపూరి మారయ్య, ఎండీ సుల్తానా, అంజిబాబు, పాలకూరి సైదమ్మ, వేముల సాయమ్మ, లక్ష్మమ్మ, మల్లమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పాల్గొని మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్న ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. పామనగుళ్ళ అచ్చాలు, ఐతరాజు నర్సింహ, బెలిజ మల్లయ్య, రూపని రాములు, కురుపటి లింగయ్య, వావిళ్ళ మహేష్, జనపాల నర్సమ్మ పాల్గొన్నారు.



చిట్యాల : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

పోరాటాలకు సిద్ధం కావాలి

రామగిరి(నల్లగొండ): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు భీమగాని గణేష్, గండమళ్ళ రాములు, ఆకిటి లింగయ్య, పోకల శశిధర్, జంజిరాల ఉమా, మంత్రాల మంగమ్మ, నకిరేకంటి మధుసూదన్, మైల సైదులు, శరత్‌కుమార్, కాసాని సత్తయ్య, దొంగరి నవీన్, కన్నెబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీకృష్ణుడి కల్యాణం



నల్లగొండ పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదవ సంఘం భవనం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బడుగుల



శ్రీకృష్ణ ఆలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గురువారం శ్రీ కృష్ణుడి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, సత్తయ్య, వరప్రసాద్, జిల్లేపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉట్ల పండుగ

నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘం భవనం, ఆర్టీసీ కాలనీలోని శ్రీ కృష్ణ ఆయంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం భవనంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, శ్రీకృష్ణ ఆలయంలో రాష్ట్ర గొర్రెల మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు, యువకులు ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. అనంతరం శ్రీ కృష్ణ ఆలయం వద్ద శ్రీ కృష్ణుడు గోపిక వేషధారణ వేసిన చిన్నారులకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. పిల్లి రామరాజుయాదవ్, బక్కతట్ల వెంకన్నయాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి యాదగిరి, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీను, అల్లి వేణు, మామిడి పద్మ, సుభాష్, నేతి రఘుపతి, మారెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, కవిత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న అయ్యప్ప సేవా సమితి సభ్యులు

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నల్లగొండ టౌన్ : వివిధ రంగాల కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్వీపర్లు, జీపీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీలు చేయనున్న సమ్మెకు, ఈ నెల 13న ఆశ వర్కర్లు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తోందని అన్నారు. ఈ సమావేశంలో చినపాక లక్ష్మీనారాయ; డబ్బికార్ మల్లేష్, ఎండీ సలీం, అవుట సైదయ్య, దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, రాంమూర్తి, శ్రీనివాస్, దయానంద్, పోలె సత్యనారాయణ, పార్వతి, నాగమణి, విజయలక్ష్మి, ప్రమీల, భూలక్ష్మి, ముత్యాలు, ధనంజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నకిరేకల్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లోని సాయి మందిర కల్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భగా క్లబ్ సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయులను సన్మానించారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారు తమ క్లబ్ సభ్యులు కావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, రావిరాల అశోక్, డాక్టర్ వీరబ్రహ్మం, నారాయణరెడ్డి, రాంమోహన్ రావు, రమాదేవి, తక్కలపల్లి ప్రభాకర్‌రావు, కడారి అనిత, గోలి మంజుల, సునిత తదితరులు పాల్గొన్నారు.

10న చాకలి ఐలమ్మ వర్ధంతి

నల్లగొండ టూటౌన్ : ఈ నెల 10వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర చీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారాయణ కోరారు. గురువారం నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో రజక భవనంలో నిర్వహించిన రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, చిక్కుళ్ల రాములు, రేబెల్లి అంజయ్య, సత్తయ్య, వెంకటేశ్వర్లు, భూతరాజు శ్రీను, పగిళ్ల సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.